క్లుప్తంగా

స్పందన అర్జీలను పరిష్కరించండి

● సబ్ కలెక్టర్ సేథు మాధవన్

మార్కాపురం: స్పందనలో ప్రజలు ఇచ్చే అర్జీలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ సేథు మాధవన్ ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మార్కాపురం మండలం గొట్టిపడియ గ్రామానికి చెందిన సరోజినీ ఆర్‌ఆర్ ప్యాకెజీలో తమ పేర్లను నమోదు చేయాలని అర్జీ ఇచ్చారు. రైతు సంఘం నేత గాలి వెంకటరామిరెడ్డి టైటిల్ డీడ్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, రైతు సంఘం కార్యాలయానికి స్థలం కేటాయించాలని అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలి

పొదిలి: బాలికలు ఉన్నత విద్యావంతులుగా ఎదగడం ద్వారా భవిష్యత్ సమాజానికి మేలు జరుగుతుందని సీడీపీఓ సుధమారుతి చెప్పారు. సోమవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ.. బాలల హక్కులకు భంగం కలిగినపుడు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుభాషిణి పాల్గొన్నారు.

సేవా సంస్థల దాతృత్వం వెలకట్ట లేనిది

యర్రగొండపాలెం: స్వచ్ఛంద సేవా సంస్థల దాతృత్వం వెలకట్టలేనిదని తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి అన్నారు. సోమవారం హార్ట్ లాండ్ గ్రేస్ అజ్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని వీరభద్రాపురం పంచాయతీ పోతురాజుపెంట గిరిజన గూడెంలో 100 మంది చెంచులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ట్రస్టుల సహకారంతో పేదలకు ఎంతగానో మేలు జరుగుతుందని, ముఖ్యంగా అడవుల్లో నివశించే గిరిజనులకు సహాయం అందుతుందని చెప్పారు. ఎంఈవో పి.ఆంజనేయులు, ఆ ట్రస్ట్ అధినేత మమతా బెంజిమెన్, సర్పంచ్ ఎ.ఆశీర్వాదం, ఎంపీటీసీ ముటుకూరి ఎల్లయ్య, వీటీడీ అధ్యక్షుడు పోతురాజు పాల్గొన్నారు.

ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య రాజీనామా

పుల్లలచెరువు: పుల్లలచెరువు మండల ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న కందుల వెంకటయ్య తన పదవికి సోమవారం రాజీనామా చేశారు. పుల్లలచెరువు ఎంపీపీగా పనిచేస్తున్న లాజర్ రాజీనామా చేయడంతో ఉపాధ్యక్షుడిగా ఉన్న కందుల వెంకటయ్యను ఎన్నిక ద్వారా ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో గతంలో ఆయనకు ఉన్న ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు లేఖను జిల్లా సీఈఓకు అందజేశారు. త్వరలో మళ్లీ ఉపాధ్యక్షుడి ఎన్నిక జరుగనుంది. ఎంపీపీ వెంట ఎంపీటీసీ రాములు పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రయదారులకు జైలు

దర్శి: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధగా నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ విక్రయాలకు పాల్పడుతూ సెబ్ పోలీసులకు పట్టుబడ్డ నిందితులకు సోమవారం దర్శి జేఎఫ్‌సీఎం కోర్టు మేజిస్ట్రేట్ జైలు శిక్ష విధించినట్లు సెబ్ ఇన్స్‌పెక్టర్ బి.సుందరరామయ్య తెలిపారు. తాళ్లూరు మండలం విఠలాపురం గ్రామానికి చెందిన కై పు నాగార్జునరెడ్డి, కాట్రెడ్డి సుదర్శన్‌రెడ్డిలకు ఏడాది జైలు, రెండు లక్షల రూపాయల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమ మార్గంలో తరలించిన 48 మద్యం బాటిళ్లను సెబ్ పోలీసులు సెప్టెంబర్ నెలలో పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి వారికి శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు.

రూ.49 లక్షలతో జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభం

మార్కాపురం రూరల్: ఇంటింటికీ మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యుడు నారు బాపన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గజ్జలకొండ పంచాయతీలో రూ.49 లక్షలతో ఏర్పాటు చేయనున్న జల్‌జీవన్ మిషన్ పనులను ఆయన ప్రారంభించారు. తూర్పుపల్లెకు రూ.9, పడమటిపల్లెకు రూ.22 లక్షలు, గజ్జలకొండకు రూ.18 లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, ఏఈ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భార్యను వేధించిన కేసులో జైలు

దర్శి: పట్టణానికి చెందిన జ్యోతి ప్రసాద్ మద్యానికి బానిసై తన భార్య విజయలక్ష్మిని కొట్టి పిల్లలను పట్టించుకోకుండా శారీరకంగా హింసిస్తున్న ఘటనలో 17 మే 2022లో అప్పటి ఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువైనందున దర్శి జేఎఫ్‌సీఎం కోర్టు జడ్జ్ జీవీఎల్ సరస్వతి నిందితునికి సంవత్సరం జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. ప్రాసిక్యూసన్ తరఫున ఏపీపీ ఎస్‌కే జాహీర్ అహ్మద్ వాదించారు. కేసుపై సరైన ఆధారాలు ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి ఎస్ఐ చంద్రశేఖర్, దర్శి కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ కాశయ్యలను ఎస్పీ మలికాగర్గ్ ప్రత్యేకంగా అభినందించారు.

యూటీఎఫ్ నేత మృతి

దర్శి: యూటీఎఫ్ సీనియర్ నాయకుడు, కురిచేడు మండలం పడమర గంగవరం ఉపాధ్యాయుడు యరగుటి తిరుపాల్‌రెడ్డి (51) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

శైవాలయాల్లో కార్తీక శోభ

గిద్దలూరు రూరల్: కార్తీక మాసం సోమవారం సందర్భంగా పట్టణంలోని పాతాళనాగేశ్వరసామి ఆలయం, కొండపై శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయం, రేడియో బావి సమీపం అభయాంజనేయస్వామి, వీరన్నబావి సమీపం కాళికాంబ ఆలయంలో, ముండ్లపాడులో భవాని శంకరస్వామి ఆలయం, కె.ఎస్.పల్లెలోని భీమలింగేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

బేస్తవారిపేట: కార్తీక సోమవారం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని మోక్షగుండం ముక్తీశ్వరక్షేత్రం, ఒందుట్లలోని బృగుమహేశ్వరక్షేత్రం, పిటికాయగుళ్లలోని పిఠికేశ్వర ఆలయం, బేస్తవారిపేటలోని శివాలయాలకు పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు చేశారు.

పుల్లలచెరువు: కార్తీక మాసంలో మొదటి సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు వేకువ జామునే స్నానమాచరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మండలంలోని శతకోడులోని సప్తకోటేశ్వరాలయం, ముటుకులలో శివాలయం, పుల్లలచెరువు, చాపలమడుగు గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. దీంతో ఆలయాల్లో శివనామస్మరణ మార్మోగింది.

త్రిపురాంతకం: కార్తీక మాసం సందర్భంగా ఆలయాల్లో భక్తులు భారీగా వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకంలోని ఆలయాల్లో కార్తీక మొదటి సోమవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు


పూజలందుకుంటున్న కాశీ విశ్వనాథస్వామి

చేశారు. అనంతరం భక్తులకు అర్చకులు ఆశీర్వచనం అందించారు.

దర్శి: కర్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారు జామునే మహిళా భక్తులు శివాలయాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. కాశీఅన్నపూర్ణా దేవి సమేత కాశీ విశ్వనాథస్వామి ఆలయం, శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి ఆలయం, శివాలయాల్లో తెల్లవారు జామున స్వామి వారికి రుద్రాభిషేకాలు, అష్టోత్తర శతనామావలి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

కురిచేడు: కార్తీక మాసం సందర్భంగా శైవాలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. స్థానిక శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి కార్తీక సోమవారం కావడంతో మహిళలు వేకువ జాము నుంచి ఆలయానికి చేరి దీపాలు వెలిగించారు. శివమాలధారణ స్వాములు, అయ్యప్ప మాలధారణ స్వాములు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి అభిషేకం, కుంకుమార్చనలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు


కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

వితరణ చేశారు. సోమవారం సాయంత్రం ప్రదోషకాల సేవ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవమూర్తులకు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి పల్లకిసేవ నిర్వహించారు. భక్తులతో ఆలయ పూజారి కురిచేటి సుబ్బారావు, విశ్వనాథశాస్త్రి పూజలు చేయించారు.

మార్కాపురం టౌన్: కార్తీక సోమవారం సందర్భంగా జగదాంబసమేత మార్కండేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తింది. శివలింగాన్ని, జగదాంబ అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి రుద్రాభిషేకం, కుంకుమార్చన చేశారు. చైర్మన్ కేశవశర్మ, ఈవో చెన్నకేశవరెడ్డి, పాలక మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

■ **తర్లుపాడు:** స్థానిక నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో స్వామివారు అర్ధనారీశ్వర అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు పవన్‌కుమార్ స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పంచామృతాభిషేకం చేశారు. ధర్మకర్త నేరెళ్ల కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ట


ప్రత్యేక పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ


పూజలు చేస్తున్న మద్దిశెట్టి రవీంద్ర

● ప్రత్యేక పూజలు చేసిన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని గుంటి గంగ సమీపంలో సోమవారం శ్రీ పార్వతీ సమేత మల్లికార్జునస్వామి నూతన ఆలయంలో పునఃప్రతిష్ఠ మహోత్సవం, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. సోమవరప్పాడు గ్రామం వద్ద క్రీస్తు శకం 1218లో శ్రీ పార్వతీసమేత మల్లికార్జునస్వామి వారి ఆలయ నిర్మాణం జరిగింది. ఈ గుడి శిథిలావస్థలో ఉన్నందున పునఃప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా విఘ్నేశ్వర, నాగదేవత, జంట నాగులు, నందీశ్వరాలయం, జీవధ్వజం, ఆలయ శిఖరం, గణపతి, పార్వతీదేవి సహితముగా మల్లికార్జునస్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సన్నెబోయిన వీరాంజనేయులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేశారు.

వెంకాయమ్మ ప్రత్యేక పూజలు

నూతన విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుంటి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట మాజీ ఎంపీపీ పోశం మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

మద్దిశెట్టి రవీంద్ర కూడా..

నూతన విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుంటి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంకా నాగార్జునరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా, సొసైటీ అధ్యక్షుడు యలమందారెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం మళ్లీ జగనే సీఎం కావాలి

దర్శి: రాష్ట్రంలో సంక్షేమం–అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాచలంపల్లి గ్రామంలో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. జగనన్న అభివృద్ధి పథకాల కిట్‌లు వలంటీర్లకు అందజేశారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ కుసుమకుమారి, సర్పంచ్ అంకాల శ్రీను, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

■ **తాళ్లూరు (ముండ్లమూరు):** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. మండలంలోని వెలుగువారిపాలెంలో సోమవారం సర్పంచ్ ముచ్చుమారి కోటేశ్వరమ్మ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. అనంతరం ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న గ్రామ మాజీ సర్పంచ్ ఓబులరెడ్డి కుమారుడిని పరామర్శించారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంకానాగార్జునరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సొసైటీ అధ్యక్షుడు యలమందారెడ్డి, జయరామిరెడ్డి, సర్పంచ్‌లు సుమలత శ్రీకాంత్‌రెడ్డి, వలి, సుబ్బారావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు పులి ప్రసాదరెడ్డి, మాజీ సర్పంచ్ ఓబులరెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు బ్రహ్మారెడ్డి, ఎర్రగంగిరెడ్డి, విష్ణు, ఎంపీడీఓ కేవైకీర్తి, ఈఓఆర్డీ రాజు, ఏపీఎం దేవరాజ్ పాల్గొన్నారు.

■ **గిద్దలూరు రూరల్:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కోటగడ్డ సచివాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైస్ ఎంపీపీ నోవెల్ ఆధ్వర్యంలో మండలంలోని ముండ్లపాడు–1 సచివాలయంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ వై.రామకృష్ణయ్య, మండల కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి, సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు కలువా సుబ్బారావు, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

■ **కంభం:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా


కాటూరివారిపాలెంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

ఉన్నారని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. స్థానిక కంభం–1 సచివాలయంలో జరిగిన జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జెండా ఆవిష్కరించి ఇంటింటికీ వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకొని బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుండటంతో ప్రజలంతా జగన్ వెంటే ఉన్నారని ఆమె తెలిపారు. మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచి సయ్యద్ ఖాసిం, ఎంపీటీసీలు ఆనంద్, రఫీ, నాగరాజు, రామ్మూర్తి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, సొసైటీ చైర్మన్ ఫజుల్లా రహమాన్, నాయకులు హుస్సేన్‌బాషా, నాగేశ్వరరావు, ఆరీఫ్, కరీంబాషా పాల్గొన్నారు.

■ **పుల్లలచెరువు:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం నాయుడుపాలెం సచివాలయ పరిధిలో నోడల్ అధికారి శరత్‌బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో నాయుడుపాలెం అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ నిధి బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. బీవీ సుబ్బారెడ్డితో కలిసి పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ కందుల వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ గాలిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గంగరాజు, చాపలమడుగు సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ రాములు, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఎంఎల్‌ఓ వాసు, నాయకులు శ్రీనివాసరెడ్డి, ముటుకూరిరాజు, వెంకట సుబ్బయ్య, ఆంజనేయులు, గురవయ్య పాల్గొన్నారు.

■ **త్రిపురాంతకం:** ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెరుగైన పాలన అందిస్తున్నందున అందరు మద్దతుగా నిలవాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. త్రిపురాంతకం మండలం లేళ్లపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ ఎస్.పోలిరెడ్డి, సచివాలయ కో ఆర్డినేటర్ యల్లారెడ్డి, వైఎస్సార్ సీపీ మహిళ నాయకురాలు సరళ పాల్గొన్నారు.

■ **పెద్దారవీడు:** రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలో కంభంపాడులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి అయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలు వివరించారు. ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, సర్పంచులు బెజవాడ అదాము, పొందుగుల వెంకటరెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ సొంతి నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ వెన్నా రామిరెడ్డి, పార్టీ నాయకులు దుగ్గెంపుడి కొండారెడ్డి, దుగ్గెంపుడి నారాయణరెడ్డి, చిన్న అబ్బిరెడ్డి పాల్గొన్నారు.

■ **రాచర్ల:** జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ షేక్ ఖాశింబీ అన్నారు. సోమవారం మండలంలోని యడవల్లి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే అనే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తొలుత యడవల్లి సచివాలయం పరిధిలో లబ్ధపొందిన లబ్ధిదారుల సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, ఎంపీటీసీ భవనం ధనమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యేలం మురళీకృష్ణ, జేసీసీ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సూర పాండురంగారెడ్డి, షేక్ మునాఫ్, చిట్టెం మార్క్, నారాయణ పాల్గొన్నారు.

■ **పెద్దదోర్నాల:** ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డితోనే పేదల జీవితాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నల్లగుంట్ల సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ నాగలక్ష్మి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్, తప్పెట్ల సీమోను, రంగయ్య, పిక్కిలి అల్లూరయ్య, గద్దలపాటి వెంకటేశ్వర్లు, కాశీరాంనాయక్, లాలునాయక్, మండల సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్ మొద్దు తిరుపతిరావు ఇంట్లో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు.

సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగన్ రావాలి

పొదిలి రూరల్: మన పిల్లలు భవిష్యత్, రాష్ట్ర భవిష్యత్ బాగుపడాలంటే వైఎస్ జగనే మళ్లీ సీఎం కావాలని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం పొదిలి నగర పంచాయతీలోని కాటూరివారిపాలెంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సచివాలయంలో సంక్షేమ లబ్ధి డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్ అందించారు. సూదనగుంట సచివాలయం పరిధిలో ప్రజలకు రూ.20 కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు మరింత మేలు కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ డానియల్ జోషఫ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ ఎస్‌కె నూర్జహాన్, జేసీఎస్ కన్వీనరు గొలమారి చెన్నారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహారావు, మాజీ జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, వినోద్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. కుంచేపల్లి సచివాలయం పరిధిలో ప్రజలకు రూ.22 కోట్ల మేర లబ్ధి చేకూరిందని జేసీఎస్ కన్వీనర్ పేరం సుభాష్‌చంద్రబోస్ రెడ్డి పేర్కొన్నారు. ఈఓఆర్డీ కృష్ణ, ఏపీఎం మాణిక్యరావు, నరసింహరెడ్డి, కొమ్మసాని వెంకటరెడ్డి, తాళ్లూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

■ **మార్కాపురం టౌన్:** పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీ–1 సచివాలయం పరిధిలో ప్రజలకు రూ.16.35 కోట్ల లబ్ధి చేకూరిందని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జి ముత్తారెడ్డి వెంకటరెడ్డి, మున్సిపల్ డిఈ సుభానీ, జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, నాయకులు పాల్గొన్నారు.

■ **మార్కాపురం రూరల్:** మండలంలోని బోడపాడు సచివాలయం పరిధిలో ప్రజలకు రూ.9.35 కోట్ల మేర లబ్ధి కలిగిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొందుగుల శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సత్యనారాయణ యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

■ **తర్లుపాడు:** మండలంలోని తాడివారిపల్లి సచివాలయం పరిధిలో ప్రజలకు రూ.23 కోట్ల మేర లబ్ధి కలిగిందని ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల లబ్ధి ఫ్లెక్సీ, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ ఎస్ నరసింహులు, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచ్‌లు జాన్‌రత్నం, రామిరెడ్డి, ఏపీఎం పిచ్చయ్య, వైస్ సర్పంచ్ ఎం శ్రీనివాసరెడ్డి, మంగళకుంట వైస్ సర్పంచ్ గుమ్మా రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు సన్మానం

యర్రగొండపాలెం: బీటీ రోడ్డు మంజూరు చేయించి నిధులు కేటాయించేందుకు కృషి చేసిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు సోమవారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో మండలంలోని గోళ్లవిడిపి గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. త్రిపురాంతకం రోడ్డు నుంచి పాత గోళ్లవిడిపి మీదుగా కొత్తగోళ్లవిడిపికి తారు రోడ్డు నిర్మాణానికి రూ.2.25కోట్లు మంజూరయ్యాయి. దశాబ్దాల కాలంగా అస్తవ్యస్థంగా ఉన్న ఈ రోడ్డులో రాకపోకలు సాగించటానికి అనేక కష్టాలు ఎదుర్కొనేవారమని ఆ గ్రామస్తులు తెలిపారు. రోడ్డు మంజూరు చేయించిన మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

యర్రగొండపాలెం: స్థానిక బస్టాండ్‌కు సమీపంలో వైఎస్సార్ మహిళా మార్ట్‌కు స్థలాన్ని కేటాయించారు. ఈ



స్థల పత్రాలు అందజేస్తున్న మంత్రి సురేష్

మేరకు సోమవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తన క్యాంపు కార్యాలయంలో స్థల పత్రాలను డీఆర్‌డీఏ–వైఎస్సార్ క్రాంతి పథం కో ఆర్డినేటర్ కుందూరు లక్ష్మిరెడ్డికి అందచేశారు. తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి ఓబులరెడ్డి, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, శ్రీనిధి మేనేజరు అమిరెడ్డి వీరారెడ్డి పాల్గొన్నారు.

హబీబుల్లా సంస్థ సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: హబీబుల్లా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరువలేనివని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సంస్థ 5వ వార్షికోత్సవం సందర్భంగా పొదిలి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం ఏర్పాటు చేసిన ఉత్తమ సేవా అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిరుపేద, మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందించడాన్ని ప్రశంసించారు. అనంతరం ఎమ్మెల్యేను, వివిధ శాఖల


సన్మానం అందుకుంటున్న ఎమ్మెల్యే కేపీ

ఉత్తమ అధికారులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సంస్థ చైర్మన్ కరీముల్లాబేగ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ తారావాణి, ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, నాగేశ్వరరావు, ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, వైఎస్సా సీపీ పట్టణ కన్వీనర్ ఎస్‌కే నూర్జహాన్ పాల్గొన్నారు.


క్రైస్తవ మిషనరీ ఆస్తులు కాపాడాలి

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో క్రైస్తవ మిషనరీ ఆస్తులను కాపాడాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ గిరికుమార్‌కు ఏబీఎం ఆస్తుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు జే.దేవానందం, విశ్రాంత ఎమ్మార్వో అబ్రహాం సోమవారం వినతిపత్రం అందజేశారు. మార్కాపురం, బేస్తవారిపేట ఏబీఎం ఆస్తుల్లో అక్రమ కట్టడాలను హైకోర్టు ఉత్తర్వుల మేరకు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

రైతు అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధి

● ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దొనకొండ: రైతుల అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధి.. అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భావిస్తున్నారని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. పోలేపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఆ పార్టీ కన్వీనర్ కందుల నారపురెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ యద్దనపూడి జాన్‌మార్క్ ఎస్సీ పాలెంలో రూ.10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డును, రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన వ్యవస్థలో ఇంకా మార్పు రావాలంటే మన జీవితాలు మారాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని గుర్తు చేశారు. అనంతరం మా నమ్మకం నువ్వే


సీసీ రోడ్డు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

జగనన్న బోర్డును ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కన్వీనర్ కందుల నారపురెడ్డి, జెడ్పీటీసీ సుధాకర్, జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, సర్పంచ్‌లు యద్దనపూడి జాన్ ప్రకాష్, వజ్రగిరి రాణి సాలోమన్, బాపనపల్లి మంగమ్మ శ్రీను, దర్శి ఏఎంసీ చైర్మన్ మిల్లర్ బుజ్జి, కన్వీనర్ పోలయ్య, ఎంపీటీసీ జాన్ మార్క్ పాల్గొన్నారు.

Paper Publication (Substituted service) FORM NO.14 (See regulation 33(2))

OFFICE OF THE RECOVERY OFFICER-II

DEBTS RECOVERY TRIBUNAL

(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam 530 020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/18/2020 — 13-12-2023

Union Bank of India, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Yedlapalli Subba Rao & others

To
(CD 1) Sri Yedlapalli Subba Rao, S/o Venkateswarulu,
R/o Anubroluvanipalem Village, Korisapadu Mandalam, Prakasam District
(CD 2) Ms Ravi Rangaiah Cold Storage Pvt. Ltd.,
Rep by its Managing Director/ Authorized Signatory, Naguluppalapadu Village & Mandalam, Prakasam District
(CD 3) Ravi Hari Babu, S/o Ravi Rangaiah,
D.No.3-66, Pamidipadu, Korisapadu, Prakasam District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/844/2018** an amount of **Rs.15,74,875/- (Rupees Fifteen Lakhs Seventy Four Thousands Eight Hundred Seventy Five Only)** along with pendentellite and future interest (@ 10.50 % per annum with half yearly rests from **26/06/2018** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited). .

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **17/01/2023 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount

Given under my hand and the seal of the Tribunal, on this date: **13/12/2023**

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer